RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 223 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ సోమవారం, ఆగష్టు 04, 2025 పేజీలు : 8 వెల: 3 రూ

Volume: 03 Issue :223 Rangareddy Editor: Ganji Venkatesh Monday, August 04, 2025 Pages:8 Price: 3/-

## స్నేహితుల దినోత్సవ సందర్భంగా స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం...



**పద్మక్రాంతి, ఆగస్టు 3, (కల్వకుర్తి ప్రతినిధి):**

వెల్దండ మండలంలోని. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన మహమ్మద్ఆసిఫ్ వారి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి స్నేహితులు మట్ట చంద్రకాంత్ గౌడ్. సాయిబాబు. మల్లేష్. వెంకటేష్. కొండల్. శ్రీను. సద్దాం ఆనంద్ పాల్గొన్నారు.

# ఘనంగా "దొంతిరి హరి శంకర్ రెడ్డి" జన్మదిన వేడుకలు





- ముఖ్యఅతిథిగా పాల్గొన్న చామకూర మల్లారెడ్డి,జక్క వెంకట్ రెడ్డి
- శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు,కార్యకర్తలు

**మేడిపల్లి,ఆగస్టు 03,పద్మక్రాంతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు వారి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మాజీ మంత్రి,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని హరిశంకర్ రెడ్డిని శాలువాతో సత్కరించి కుటుంబసభ్యులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన సాయి నగర్ హిల్స్ కాలనీ,విహారిక కాలనీ, ఇంద్రప్రస్థ కాలనీల ముఖద్వారాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,మధుసూదన్ రెడ్డి, లేతకుల మాధవి రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,ప్రభు, పింగళి జోగిరెడ్డి,బుల్లెట్ శంకర్,కిరణ్ నాయక్,పాశం నరేందర్ రెడ్డి,డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "ఓం విహార్ కాలనీ" నూతన కమిటీకి

# ఘన సన్మానం

- కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన చామకూర మల్లారెడ్డి, జక్క వెంకట్ రెడ్డి,అనంతరెడ్డి





**మేడిపల్లి,ఆగస్టు 03,పద్మక్రాంతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ ఓం విహార్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ శాసనసభ్యులు,మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ యంపల్ల అనంత రెడ్డి పాల్గొని నూతన అధ్యక్షుడు అయోధ్య యాదవ్,జనరల్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి, కోశాధికారి వీరారెడ్డి ఇతర కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి,మాజీ కార్పొరేటర్ అనంతరెడ్డి త్వరలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో ఓం విహార్ కాలనీ తరఫున అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వివిధ కాలనీలో అధ్యక్ష,కార్యదర్శులు పార్టీ నాయకులు,కాలనీ పెద్దలు బిర్లా శంకర్,మచ్చ వెంకటేశం,కృష్ణారెడ్డి సంగారెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు.



**పద్మక్రాంతి, ఆగస్టు 3, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

స్నేహితుల దినోత్సవం సందర్భంగా తోటి స్నేహితులతో కలిసి స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం మిడ్జిల్ లో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ ను కట్ చేసి ఒకరిని ఒకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ... వయసుతో నిమిత్తం లేకుండా ఆటపాటలాడే బాల్యం నుండి వృద్ధాప్యం వరకు స్నేహం ఓ మధురమైన అనుభూతి అన్నారు. అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహమని, అమ్మానాన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు అన్న మొదలైన బంధాలను ఆ దేవుడే సృష్టించి ఇచ్చిన స్నేహితులను మనమే ఎంచుకోవడానికి ఆ దేవుడిచ్చిన వరమన్నారు. మంచి స్నేహాన్ని సంపాదించుకొని భద్రంగా కాపాడుకుంటే అది మన జీవితాన్ని సంతోషంగా ఉంచుతుందని వారు అన్నారు. ఎదుటి వాడి కోపాన్ని తాపాన్ని భరించే వాడే స్నేహితుడని పేర్కొన్నారు. మనకు గురువుల బోధించి దారి చూపి తప్పు చేసినప్పుడు మందలించే వ్యక్తి నిజమైన స్నేహితుడని వారు అన్నారు. ఈకార్యక్రమంలో పద్మక్రాంతి రిపోర్టర్ భాస. బాల్ నారాయణ, టీవీ9 రిపోర్టర్ లక్ష్మణ్, పి. సత్యనారాయణ గౌడ్, ఎన్న%శీ% మహేష్ కుమార్, మారేపల్లి శ్రీనివాసులు, భీమ్ రాజు, రమేష్, శ్రీను నాయక్, నిస్సర్, పరంజ్యోతి, తోపాటు పలువురు స్నేహితులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యల హక్కుల సాధనకై పోరాటానికి బయలుదేరిన నాగారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు




**నాగారం, ఆగస్టు 3 తుంగతుర్తి (పద్మక్రాంతి ప్రతినిధి):**

ఆగస్టు 3 న వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న ఆర్యవైశ్య రాజకీయ రణభేరికి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పిలుపుమేరకు, ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై ఆదివారం హైదరాబాదులో జరగనున్న వైశ్య రాజకీయ రణభేరి విజయవంతం చేసేందుకు నాగారం మండల కేంద్రంలో ఆర్యవైశ్యల హక్కుల సాధనకై పోరాటానికి బయలుదేరిన సూర్యాపేట జిల్లా నాగారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచినీళ్ల మహేందర్ , ఉపాధ్యక్షుడు బుక్క శ్రీనివాస్, కార్యదర్శి గజ్జం శివాజీ, శ్రీ మూర్తి,శివప్రసాద్, శంకర్ ,నాగయ్య, యాదగిరి, రమేష్, వెంకన్న, శ్రీనివాస్ శ్రీరంగం ,యాదగిరి ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 42000 ఆర్థిక సాయం...





**పద్మక్రాంతి, ఆగస్టు3, (కల్వకుర్తి ప్రతినిధి ):**

కడ్తాల్ మండలంలోని పేదింటి వివాహానికి మాజీ జెడ్పిటిసి. లంబాడి హక్కుల పోరాట సమితి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ పేదింటి ఆడపిల్ల వివాహానికి మేనమామ కట్నం కింద 21000 రూపాయిల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. తాజాగా ఆదివారం కడ్తాల్ మండలలోని గానుగమర్ల తండా. గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాకు. చెందిన నెనావత్ దేవి కిషన్. దంపతుల కుమార్తె మీనా. వివాహానికి 21000 ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను ట్రస్ట్ చైర్మెన్ దశరథ్ నాయక్ చేతుల మీదుగా అందించారు. దానికి తోడు మీనా. వివాహానికి గ్రామపంచాయతీ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000. డైరెక్టర్ సేవ్య 5000. మాజీ ఉ పసర్పంచ్ శారద పాండు 25000. శ్రీను 10000. లక్ష్మణ్ 10000. శ్రీను 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించగా. అలాగే రేఖ్య తండ గ్రామపంచాయతీ పరిధిలోని. టాక్ రాజ్ గూడ గ్రామపంచాయతీకి చెందిన వద్యావత్ అనిత దేవుల .దంపతుల కుమార్తె నిహారిక. వివాహానికి ట్రస్టు ద్వారా 21000 వేల రూపాయలతో పాటు మేనమామ కన్నం కింద పట్టుచీరను కానుకగా అందించారు. కోట్య 10000 నిహారిక. కు ఇచ్చారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ సులోచన సాయిలు. మాజీ ఎంపీటీసీలు ప్రియా. రమేష్. మంజుల. చంద్రమౌళి. మాజీ ఉ పసర్పంచ్ రామకృష్ణ. జగన్ నాయకులు రాములు నాయక్. ధర్మ. కృష్ణయ్య. శ్రీనివాస్ గౌడ్ సత్యనారాయణ. చందు. పాండు రాజు. శ్రీకాంత్. మహేష్. చందర్ రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీరుస్తున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.

**ఊర్కొండ, ఆగస్టు 3 (పద్మక్రాంతి):**



మండలంలోని ఊర్కొండ పేటలో గ్రామ ప్రజల దహార్తి తీర్చడానికి ఆదివారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు బోరు, మోటారు కోసం నిధులు మంజూరు చేశారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆదివారం గ్రామంలోని కాటమోని జంగయ్య వీధిలో బోరు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు తన సమస్యలుగా భావించి ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని అన్నారు. బోరు మంజూరు చేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వహీదోద్దీన్, మాజీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఆంజనేయ స్వామి పాలకమండలి సభ్యులు మొండేళ్ల రమేష్, మొండేళ్ల కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ పాపయ్య గౌడ్, కాటమోని జంగయ్య, పర్వతాలు తదితరులు ఉన్నారు.

# నేతన్నలకు ఉచిత విద్యుత్ అందజేయాలి.

- చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నాయకుడు కటకం వెంకటేశం.

**యాదాద్రి భువనగిరి జిల్లా, ఆగస్టు 3, (పద్మక్రాంతి ప్రతినిధి):**

రైతన్నలకు మాదిరిగా నేతన్నలందరికీ ఉచిత విద్యుత్ అందజేయాలని చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నాయకుడు కటకం పెద్ద వెంకటేశం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల నేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకానికి ఆమోదం తెలుపడంపై ఆయన స్పందించి ఆదివారం విలేఖరులతో మాట్లాడారు. కూడు, గుడ్డ, నీడ అంశాలలో రైతన్న ఆహారం అందించి ప్రాణాలు నిలబెడితే నేతన్న తయారు చేసే గుడ్డతో మనిషికి మానం నిలుస్తుందన్నారు. అంతటి ప్రాధాన్యత గల నేతన్నలందరికీ రైతుల మాదిరిగా ఉచిత విద్యుత్ అందించాల్సిన అవసరం ఉ ందన్నారు. తెలంగాణాలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ నేత కార్మికులు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యుత్ బిల్లుల భారం వారి తక్కువ ఆదాయంపై మరింత ప్రభావం చూతుందని రైతుల సేద్యానికి ఉచిత విద్యుత్ అందజేసిన విధంగా నేత కార్మికుల చేనేత మగ్గాలు, మర మగ్గాలకు కూడా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రధానంగా చేనేతలకు ప్రసిద్ధి అయిన పోచంపల్లి, గద్వాల మరమగ్గాలకు ప్రసిద్ధి అయిన సిరిసిల్ల, భువనగిరి, మరో భీవండిగా పేరున్న రఘునాధపురంలలో ఎంతో మంది నేతన్నలు వృత్తిపై ఆధార పడి జీవనోపాది పొందుతున్నారన్నారు. సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అయిన చేనేత రంగానికి ఆగస్టు 7లోగా ఉచిత విద్యుత్ అందజేసి మరింత బలోపేతానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.



**పద్మక్రాంతి, ఆగస్టు3,(కల్వకుర్తి ప్రతినిధి):**

వెల్దండ మండలంలోని గుండాల గ్రామ పరిధిలో శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంలోని కోనేరులో గత శివరాత్రి రోజున ప్రమాదశాత్తు మరణించిన పెరుమాళ్ళ ఉమేష్ కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి నుంచి 10,00,000 (పది లక్షల రూపాయలు) ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మంజూరు చేయించారు. ఈచెక్కును ఉమేష్ తండ్రి పెరుమాళ్ళ రాములు, అమ్మ పెరుమాళ్ళ లక్ష్మీ లకు అందజేశారు. ఈకార్యక్రమంలో గుండాల దేవాలయ కమిటీ చైర్మన్ మల్లేపల్లి సందీప్ రెడ్డి, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు మల్లేపల్లి పర్వత్ రెడ్డి, రాజేశ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు అరుణ్, కొమ్ము అంజయ్య, కొమ్ము లింగమయ్య, వావిళ్ళ తిరుపతయ్య, ఆలయ అర్చకులు కృష్ణయ్య శర్మ, నరహరి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మన ఆలోచన సమితి జెండా ఆవిష్కరణ



**నాగారం, ఆగస్టు 3 తుంగతుర్తి (పద్మక్రాంతి ప్రతినిధి) :**

సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఈటూరు గ్రామంలో ఆదివారం మన ఆలోచన సమితి తెలంగాణ రాష్ట్రం తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జి గునిగంటి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈటూర్ గ్రామంలో బీసీల చైతన్యం కార్యక్రమ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుడిగే పవన్ గౌడ్, మొగుల నరసింహస్వామి గౌడ్, బండి ఉపేందర్ గౌడ్,గోడదాటి సైదులు ముదిరాజ్, బండి నరసింహ గౌడ్, చొప్పరి రాజు ముదిరాజు, కన్నెన మహేష్ యాదవ్, కొరివి వీరయ్య యాదవ్, డాక్టర్ సైదులు గౌడ్, బండి అజయ్ గౌడ్, రామకృష్ణ చారి, మొగుళ్ళ హరీష్ గౌడ్, బండి రమేష్, బండి మైసయ్య కొడారి అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథంకు గజమాలతో ఘనంగా సత్కారం



**ఎల్బీనగర్, ఆగస్టు3, (పద్మక్రాంతి):**

ప్రముఖ సంఘ సేవకులు అఖిలభారత విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షులు కౌలే జగన్నాథం కు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. జగన్నాథం సమాజసేవతో పాటు విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ పంచ కులాల అభ్యున్నతి కై అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన చేతివృత్తులు గ్రామీణ వృత్తుల వారి కష్టాలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వంతో విన్నవిస్తూ సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తూ ప్రజల మనిషిగా ఎంతో కీర్తి గాంచిన కవుల జగన్నాధంను రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే అవార్డుతో పాటు ప్రశంసా పత్రం అందజేస్తూ గజమాలతో ఘనంగా సన్మానించారు.

## ఉప్పల చారిటబుల్ ద్వారా మృతునీ కుటుంబానికి ఆర్థిక సహాయం.

- ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**పద్మక్రాంతి, ఆగస్టు3,(కల్వకుర్తి ప్రతినిధి):**

కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన సేవకుల బాలయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %ఉ% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాడు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కల్పన కృష్ణయ్య మాజీ ఉప సర్పంచ్ ఖాజ గ్రామ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య నాయకులు ఏకంబరం .శేఖర్. శంకర్. రామస్వామి. సాదిక్.జంగయ్య, తదితరులు ఉన్నారు.

## సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శిగా ఎస్.ఎండి ఫయాజ్ ఎన్నిక



**పద్మక్రాంతి, ఆగస్టు3,(కల్వకుర్తి ప్రతినిధి):**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శిగా ఎస్ఎండి ఫయాజ్ ఎన్నుకోవడం జరిగిందని కల్వకుర్తి పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 1 ,2 తేదీల్లో కల్వకుర్తి పట్టణంలో జరిగిన సిపిఐ జిల్లా మూడో మహా-సభలో ముగింపు రోజు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలనరసింహా.లసమక్షంలో ఫయాజ్ సిపిఐ జిల్లా రెండో కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన ఫయాజ్ 1994 నుండి సిపిఐ ఉద్యమాలలో విద్యార్థి యువజన రంగాలలో పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ వచ్చారు గతఆరు సంవత్సరాలుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా పనిచేస్తూ వస్తున్న ఫయాజ్ ఈ మహాసభలో కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది మొత్తం 29 మంది కౌన్సిల్ సభ్యులు ముగ్గురు క్యాండిడేట్ సభ్యులు ఐదుగురు ఆహ్వానితులతో జిల్లా సమితిని 11 మంది కార్యవర్గ సభ్యులతో జిల్లా కౌన్సిల్ ఎన్నికవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి పరుష రాములు.తది తరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో కేంద్ర ప్రభుత్వ వాటా 50 శాతం ఉంది.

- ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్యకు తెలియకుంటే తెలుసుకోవాలి.
- ఎమ్మెల్యే బహిరంగ చర్చకు సిద్ధమా అని హెచ్చరిక.
- బిజెపి యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్.



**పద్మక్రాంతి, యాదగిరిగుట్ట:**

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పీఎంఏవై, ఎన్ఎఫ్. బీసి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్యతో బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ బిజెపి యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ సవాల్ విసిరారు. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇల్లులు, బీజేపీ, బిఆర్ఎస్ వాళ్ళకు ఇస్తున్నామని డబ్బా కొడుతూ సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటుగా ఉందన్నారు. ఇలాంటి బోగస్ ప్రచారం ఆపేస్తే మంచిదని లేకుంటే మిమ్మల్ని చూసి జనాలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నట్టు చెప్పుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అందులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం బీజేపీ కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై స్కిం క్రింద 2,50 000 రూ. ఇస్తుందని గుర్తు చేశారు. ఈ విషయం తెలియకుంటే ప్రభుత్వ ఫీల్డ్ ఆఫీసర్ లను అడిగి తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ ఫీల్డ్ ఆఫీసర్ లు పీఎంఏవై ఆప్ లో ఫోటోలు అప్లోడ్ చేస్తున్నారా లేదా దీనిపై బిజెపి పార్టీతో బహిరంగ చర్చకు ఆలేరు ఎంఎల్ ఏ సిద్ధమా అని కర్రె ప్రవీణ్ ప్రశ్నించారు.

## నందివనపర్తి లో ఘనంగా బీరప్ప బోనాలు





**పద్మక్రాంతి, ఆగస్టు 3(యాచారం):**

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో లో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు మహిళలు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు.బోనాల ఊరేగింపులో ఒగ్గు కళాకారులు డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రజలందరూ చల్లగుండాలని మొక్కులు తీర్చుకున్నారు.బీరప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో భక్తులు, ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజ్ నాయక్, మూడేడ్ల వెంకట్ రెడ్డి, కురుమ సంగం కులపెద్దలు, బంధువులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం..



**షాద్ నగర్, ఆగస్ట్ 3 (పద్మక్రాంతి ప్రతినిధి):**

షాద్నగర్ యూత్ కరేజ్ ఆధ్వర్యంలో ఫరూఖ్ నగర్లోని యువత సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కరేజ్ షాద్నగర్ అధ్యక్షులు ఆదిల్ మాట్లాడుతూ.. ప్రస్తుతం వైద్యం ఒక వ్యాపారంగా మారిందని, పేద, మధ్యతరగతి ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని, యూత్ కరేజ్ ఆధ్వర్యంలో ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించామని అన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలకు క్యాంప్ ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. ఈశిబిరంలో ప్రజలకు తమ ఆరోగ్య సమస్యలకు తగిన మందులను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. యూత్ కరేజ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందుకు ప్రజలందరి సహకారం కావాలని ఆదిల్ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆఫ్నాన్, యూత్ నాయకులు సుభాన్, ఖయ్యూమ్, అయాన్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి కాలనీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఏకగ్రీవం

- అధ్యక్షుడిగా జి. భాస్కర్ రెడ్డి,ప్రధానకార్యదర్శిగా
- టి.దేవేందర్ రెడ్డి,కోశాధికారిగా
- ఎస్.అరవిందన్ ఏకగ్రీవం



**ఉప్పల్,ఆగస్టు 03,పద్మక్రాంతి:**

ఉప్పల్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా జి. భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా టి.దేవేందర్ రెడ్డి, కోశాధికారిగా ఎస్.అరవిందన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జి.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా, అందరిని కలుపుకొని నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీవాసులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మానవత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు.

- అంతర్జాతీయ స్నేహితులు దినోత్సవం సందర్భంగా బాధిత కుటుంబానికి రూ..29,500 అందజేత
- స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటామన్న స్నేహ బృందం.



**తలకొండపల్లి, ఆగస్టు 3 (పద్మక్రాంతి ప్రతినిధి):**

రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండలంలోని రాంపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008లో పదవతరగతి చదివిన విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. ఇటీవల అనివార్య కారణాల వలన జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మీసాల మహేష్ మరణించడం జరిగింది. ఆదివారం 3న అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని స్నేహితులలో ఒక్కడైన మీసాల మహేష్ మరణించటంతో 2007-08 పదవతరగతి స్నేహితుల ప్రోత్సాహంతో మీసాల మహేష్ యొక్క భార్య శీరష కుమారుడు రియాన్ష్లను ఆదివారం చిన్ననాటి స్నేహితుల బృందం కలిసి మనోధైర్యాన్ని కల్పించి, వారికి రూ. 29,500 ఆర్థిక సహాయం చేశారు. చనిపోయిన మీసాల మహేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్నేహ బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు మీసాల మహేష్, తిరుమణి మహేష్ గౌడ్, మహిపాల్ గౌడ్, దర్వుల మల్లేష్, కాకి శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు.

**పద్మక్రాంతి, ఆగస్టు 3, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

స్నేహితుల దినోత్సవం సందర్భంగా తోటి స్నేహితులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్, బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం హైదరాబాదులో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ ను కట్ చేసి ఒకరిని ఒకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ





సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ... వయసుతో నిమిత్తం లేకుండా ఆటపాటలాడే బాల్యం నుండి వృద్ధాప్యం వరకు స్నేహం ఓ మధురమైన అనుభూతి అన్నారు. అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహమని, అమ్మానాన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు అన్న మొదలైన బంధాలను ఆ దేవుడే సృష్టించి ఇచ్చిన స్నేహితులను మనమే ఎంచుకోవడానికి ఆ దేవుడిచ్చిన వరమన్నారు. మంచి స్నేహాన్ని సంపాదించుకొని భద్రంగా కాపాడుకుంటే అది మన జీవితాన్ని సంతోషంగా ఉంచుతుందని వారు అన్నారు. ఎదుటి వాడి కోపాన్ని తాపాన్ని భరించే వాడే స్నేహితుడని పేర్కొన్నారు. మనకు గురువుల బోధించి దారి చూపి తప్పు చేసినప్పుడు మందలించే వ్యక్తి నిజమైన స్నేహితుడని వారు అన్నారు. ఈకార్యక్రమంలో యూనివర్సిటీ, డిగ్రీ పూర్వ విద్యార్థుల కలిసి స్నేహితు దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

"చుండూరు"మృతవీరులకు

# ఘన నివాళులు

- బోడుప్పల్లో 337వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల
- దళిత,బహుజనుల అభివృద్ధికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి
- - అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య





**మేడిపల్లి,ఆగస్టు03,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 337వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఆగస్టు 06,2025 నాటికి చుండూరు మారణకాండ జరిగి 34 సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా మృతువీరులకి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు.అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటికి అమలు కావడం లేదని,సుమారు 80 ఏళ్ల ఈ స్వాతంత్ర భారత దేశంలో ఇంకా దళితుల పైన దాడులు, మానభంగాలు జరగడం దురదృష్టకరమని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా రాజ్యాంగాన్ని అమలు చేయకపోవడంతో ధనవంతుడు మరింత ధనవంతుడిగా పేదవాడు ఇంకా నిరుపేదగానే ఉన్నారని,బడుగు,బలహీన,దళిత బహుజనల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,గరుగుల యాకయ్య,యేసు రాజు,చిల్ల అంజయ్య,సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గా పల్నాటి యాదయ్య.

**ఐదవసారి ఎన్నిక చేసుకున్న సిపిఐ అధిష్టానం.**

**రంగారెడ్డి జిల్లా,ఆగస్టు 3 (పద్మక్రాంతి ప్రతినిధి):**



సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గా పల్నాటి యాదయ్య ను సిపిఐ అధిష్టానం ఐదవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ రంగారెడ్డి జిల్లా 17 వ మహాసభ మొయినాబాద్ లోని అంజనీదేవి గార్డెన్ లో మహేశ్వరం మండలం నాగారం గ్రామానికి చెందిన పల్నాటి యాదయ్య ను ఎన్నుకున్నారు. అదేవిదంగా మూడో సారి జిల్లా కార్యదర్శిగా పాలమాకుల జంగయ్య ను నియమించారు. ఈ ఎన్నికలో పుస్తకాల నర్సింగరావు, ఓ. యాదయ్య, పి. పర్వతాలు లను కార్యవర్గ సభ్యులకు కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం.

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.
- సాయి నగర్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభం.



**మహేశ్వరం, ఆగస్టు 3 (పద్మక్రాంతి ప్రతినిధి):**

ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఒకటవ డివిజన్ సాయి నగర్ కాలనీలో 22 సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..

గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు ఇవి ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి కాలనీ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు వ్యాపారులు, ప్రజలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, లిక్కి కృష్ణారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పుట్టకళ్ల సంతోష్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, వెంకటేష్, యశ్వంత్, శంకర్, సురేష్, నరసింహ, భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు అశోక చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉమేష్ కుటుంబానికి ఎక్స్గ్రేషియా రావడానికి ధర్మ సమాజ్ పార్టీ మరియు దళిత సంఘాల నాయకులు కారణం...





**పద్మక్రాంతి, ఆగస్టు3, (కల్వకుర్తి ప్రతినిధి):**

వెల్దండ:మండల పరిధిలోని గుండాల గ్రామంలోశివరాత్రి పర్వదినం సందర్భంగాకోనే-రులోస్నానం ఆచరించడానికి వచ్చిప్రమాదవశాత్తు చనిపోయినవిద్యార్థి ఉమేష్ కి నష్టపరిహారంగా ఎక్స్గ్రేషియాతోపాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగంఅలాగే ఐదెకరాల భూమితో పాటుఒకగృహం కల్పించాలని

ధర్మ సమాజ్ పార్టీకల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ వంకేశ్వరం రమేష్ డిమాండ్ చేస్తున్నారు. ఉమేష్ మృతదేహాన్ని ప్రభుత్వం పెద్దలు స్థానిక పోలీసులు ఏమి చెప్పకుండా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బొలెరో వాహనంలో తీసుకెళ్తుండగా అడ్డుకొని మృతుడి కుటుంబ సభ్యులతో పాటు ధర్మ సమాజ్ పార్టీ మరియు దళిత సంఘాల నాయకులు,వివిధ ఉద్యమ నాయకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కలిసికట్టుగా ధర్నా చేశాము.అందులో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, గుండాల దేవ-స్థానం పాలకమండలి సభ్యులు నష్టపరిహారంగా పది లక్షలు ప్రభుత్వం తరపున అందజేశారు.అయితే ఉమేష్ కుటుంబానికి 10 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోకుండా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ మరియు దళిత సంఘాల తరఫున ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాను.ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నాగార్జున, చంద్రశేఖర్,మహేష్ లు పాల్గొన్నారు.

# హలో ముదిరాజ్ చలో హైదరాబాద్..

- ముదిరాజులను బిసి-డి నుండి "ఏ"లోకి మార్చాల్సిందే..!
- ఈనెల 12న టిఎంపిఎస్ ఆవిర్భావ సభ
- పిలుపునిచ్చిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ, కాన్స్టెన్సీ ఇంచార్జ్ అశోక్
- నీల మధు చేతుల మీదుగా పోస్టర్స్ ఆవిష్కరణ

**షాద్ నగర్, 3 ఆగస్ట్ (పద్మక్రాంతి ప్రతినిధి ):**



షాద్ నగర్ : రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి బీసీఏ గ్రూపులోకి మార్చాల్సిన అవసరం ఉంది అని పలువురు ముదిరాజ్ సంఘం నేతలు అభిప్రా-యపడ్డారు. ఆదివారం ఈ మేరకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ ముదిరాజ్, షాద్ నగర్ కాన్స్టెన్సీ ఇంచార్జ్ మంగ అశోక్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలివెళ్లి నీలం మదు తన క్యాంప్ ఆఫీసులో టీఎంపీఎస్ పోస్టర్లను ఆవిష్కరింప చేయడం జరిగినదని తెలిపారు. సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు కండువ వేసి ఆహ్వానించారు. ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ముదిరాజులు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. అవసరమైతే బీసీ కులాలను కలుపుకొని పోరాడాలని అన్నారు. సందర్భంగా శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నీలం మధు అని, నిరంతరం సమస్యలపై పోరాడుతూ అలుపెరుగని యోధుడిగా ప్రతి ఒక్కరికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంసెన్సీ కోశాధికారి కొండే యాదయ్య, సభ్యులు పిట్టల అంజయ్య ముదిరాజ్, లీగల్ అడ్వైజర్స్ మానపాటి ప్రదీప్ కుమార్ ముదిరాజ్, కూతలి వేణుగోపాల్ వీరితోపాటు నారబోయిన శ్రీనివాస్, మహేష్, రంజిత్, కే శేఖర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ బంగారు మైసమ్మ బోనాల్లో "వాసవి క్లబ్స్ ప్రసాద వితరణ"

**గత 10 సంవత్సరాలుగా వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు**



**మేడిపల్లి,ఆగస్టు 03,పద్మక్రాంతి:**

బోడుప్పల్ శ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం బోడుప్పల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 150 కిలోల పులిహోర ప్రసాద వితరణ నిర్వహించారు.గత 10 సంవత్సరాలుగా ఈ సేవలు రీజినల్ చైర్మన్ అధికార పర్యటనలో భాగంగా నిర్వహించడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో అధికార పర్యటనకు విచ్చేసిన రీజియన్ చైర్మన్ గాదె రాజేశ్వర రావు,రీజియన్ సెక్రటరీ లింగా రాంమోహన్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.బోడుప్పల్ లోని ప్రజా ప్రతినిధులు,భక్తులు వాసవి క్లబ్ బోడుప్పల్ వారిని ప్రశంసించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డ్రగ్గిస్ట్ ఫార్మాసిస్టు అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ శర్మ,అశోక్ గుప్తా,సిద్ధి రాజేందర్,పసుపు నూరి శ్రీనివాస్ పల్లా నరేందర్ గుండా రామ్ సతీష్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గుప్తా, పట్కారి రాజేష్,మంతన్ గౌడ్ రాజేష్, కుమార్,గంజి శ్రీనివాస్ రావు,చిట్టి చంద్రశేఖర్,అప్పన్న సుబ్రహ్మణ్యం దాచేపల్లి బద్రి,ప్రగతి,లత,కవిత, శిరీష,దీపికా రాణి,పద్మజ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీ సూర్యగిరి రేణుకా ఎల్లమ్మ బోనాల పోస్టర్‌ను ఆవిష్కరణ.

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

**మహేశ్వరం, ఆగస్టు 3 (పద్మక్రాంతి ప్రతినిధి):**



బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, మన ఆధ్యాత్మిక, సాంప్రదాయ విలువలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి చేత రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ రెడ్డిగల్ల రత్నం,తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రెడ్డిగల్ల సుమన్, మాజీ సర్పంచ్ బాట సురేష్, సర్దార్ నగర్ మాజీ సర్పంచ్ నర్సింహ, మాజీ ఎంపిటిసి లింగం సురేష్, నాయకులు ఎరుకల నాగేష్ గౌడ్, బుచ్చిరెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి.





**పద్మ క్రాంతి, ఆగస్టు 03, తలకొండపల్లి**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో అంతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నాగేష్ వాళ్ళ తమ్ముడు గణేష్ తలకొండపల్లి ఎక్స్ రోడ్లో పెట్టిన నూతన శ్రీ గణేష్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభించిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ ముదిరాజ్, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డిగ్రీ కృష్ణ, మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, లక్ష్మన్ నాయక్ , సీనియర్ నాయకులు డేవిడ్ , రేణు రెడ్డి, అజీజ్, చిన్న హరి మోహన్ రెడ్డి , మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, రాజేంద్ర నాయక్, బి యాదగిరి, తుమ్మ నరసింహ, గ్రామ అధ్యక్షుడు రమేష్, జూలపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.